శ్రీహరిభక్తసంవాదశతకము

SL NO 483

13444

శుభమస్తు.

శ్రీహరిభక్తసంవాదశతకము

(ప్రథమ ద్వితీయ భాగములు.)

ఇది,

కర్నూలు తాలూకా పోలుకల్లు గ్రామ నివాసస్థులగు

వైశ్యకుల విసనకర్ర

శింగరయ్యగారిచే

రచియింపఁబడి ప్రచురింపఁబడియె.

కర్నూలు.

చంద్రమౌళీశ్వర ముద్రాక్షరశాలయందు

యస్. వి. రాఘవయ్యగారిచే

ముద్రింపఁబడియె.

1911.

(వెల 3 అణాలు.)

శుభమస్తు. శ్రీగురుర్జయ. శ్రీపాండురంగాయనమః

శ్రీసద్గురవేనమః

శ్రీశారదాంబాయనమః

శ్రీగణాధిపతయేనమః



శ్రీహరిభక్తసంవాదశతకము.

-ప్రథమభాగము-

(కందపద్యములు.)

శ్రీరమణి హృదయేశ్వర!
కారుణ్య గుణాంతరంగ కమనీయ్యశుభా!
రారా యని మిముదలచిన!
కోరికెలొసగుచుఁబ్రోవవె గోవిందహరీ! ౧.

నాదండ మెవ్వరో హరి।
కోదండాదీశుగురుని శిష్యుండహరీ।
నీదయ దప్పకురా యిక
శ్రీధర పోల్కొంటివాస శ్రీకృష్ణహరీ॥ ౨.

పలుకుదువీవే శుభములు।
పలుకంగా రాని పలుకు పలుకుదు వీవే।
పలుకుట మోక్షము గలిగె।
పలుకే పలికించు శింగదాసునకుహరీ॥ 3.

ధరవైశ్య కులములోపల।
స్థిరముగ జన్మించినాడ శ్రీగురుని కృపచే।
స్థిరచిత్తముతో పలికితి।
మరువకు నా మనవి నీదు మనసునను హరీ॥ ౪.

శృతికవులు బలుకు పలుకులు।
శృతితానై యుండ వేదశృతులవి కావే।
మతి నీవు యిచ్చినంతయు
శృతివాక్యంబనుకొ భక్తసుతులంటె హరీ॥ ౫.

హరి శంధమనుచు బలికితి।
హరిశంధముల్వునో కావా హరి హరి నేనా।
హరిదాస దాసదాసుల।
ధరిచేరిన దాసదాస దాసుండ హరీ॥ ౬.

హరిదాసుల సంవాదము।
హరిభక్తుల కొల్వగాక నస్యులవశమా।
గురుభక్త వారలకెల్లను।
పరిపక్వంబెల్లు గానబడునయ్య హరీ॥ ౭.

స్నానము సంధ్యాజపములు।
దానము ధర్మంబు దేవతార్చనవిధులున్
యేనియుతులేల తెలియగ।
మాణిక్యము దొరికె నీదు మర్మంబుహరీ। ౮.

నిన్నెరుగనన్ని వ్రతములు।
యెన్నిక బంగారువాన్నె యిత్తడివలె నే।
నిన్నుమదిదెలియు వ్రతములు।
వెన్నెలా నెయ్యాముడుకున్న విధముండు హరీ॥ ౯.

వేదము శాస్త్రము చదివితే।
సాధనములనేక తర్కసంవాదంబుల్।
వాదించకొక్కసూత్రము।
సాధించినవాడు ముక్తిసాధకుడు హరీ॥ ౧౦.

నీసూత్రముతో నాడితి।
నాసూత్రము లేకయున్నా నాడుట లేదే।
నీసూత్రముతో నాడిన।
దాసునకీ పాతకంబు తగదయ్యా హరీ॥ ౧౧.

నీవేనుచును నమ్మితె।
నీవే దయజూడవలయు నే గాదంటే।
నావల యెవడుండును మరి।
నీవల్లనె బుట్టుకుండె నిఖిలంబు హరీ॥ ౧౨.

నీవాడించే ఆటలు।
నీవే కాదంటె తప్పు నీదో నాదో।
నీవాడననుచు బలికిన।
కోవిద నుతమాయ నీకు కూడదిక హరీ॥ ౧3.

నీవలన పుణ్యపాపము।
నావలనె కట్టికుడుప న్యాయంబా నా।
కావలసి చేసినాడవు।
పావురముగ డేగకిచ్చు ఫలమేమి హరీ॥ ౧౪.

కాయములో నెవడుండెను।
స్త్రీయా పురుషుండుగాడు।
శివుడా విష్ణా ఆయన పేరేమందురు।
మాయాదర్పణములోని మణివలెను హరీ॥ ౧౫.

మొదలను నీలో బుట్టితె।
తుదకెల్లను నీవె కాక దోషము నాకా।
కొదువలు నెంచను నీకిది।
పద్దమా పద్యంబ కాలక్షేపంబె హరీ॥ ౧౬.

ప్రథమభాగము

మన్నగ్ని నీరు గాలియు।
మిన్నుతో నైదైన విట్లు మెరళను నొకటై।
యున్నతము లెల్ల యేర్పడ।
కన్నక్వాడు జీవుడెట్లు కుదురయ్యె హరీ॥ ౧౭.

మదనాగ్ని మొదటవిత్తది।
ముదితియు పుందయని గూర్చ సుతుడుదయించెన్।
పృథివెల్లపండినిండెను।
నదియే హరిచేసెపంట నన్నిటను హరీ। ౧౮

చెట్టా విత్తా ముందర।
గట్టా నీకన్నముందు కర్మంబేనా।
యెట్టాయ నీవుగూర్చని।
జేటికి స్త్రీపురుషులెట్లు యేర్పడిరి హరీ॥ ౧౯.

అన్నియు నీపై వుండియు।
నన్నిటికి దేహమనెడి దదిసంచితమా।
నిన్నెరుగ నదేమాయను
కన్నులప్రణయంబు చెప్పఖర్మంబా హరీ॥ ౨౦.

ఎక్కడయుంటినా లోగా।
యిక్కడికిని యెవరు బిలువ వినివచ్చితినో।
యిక్కడనుండికవెదలితె।
నెక్కడ బోవుదునా తెలియదిది వింత హరీ। ౨౧.

ఆతనువు జేయు ఖర్మము।
యీతనువున దీర్చనీకు యిది నీమతమా।
మేతలు మెయ్యని పశువుల।
కూతలకును బందెగొన్న కుచితంబె హరీ॥ ౨౨.

మాయల గారడి తానై।
కాయంబనే పుట్టిలోన కర్మప్రపాముఙె।
నీయాజ్ఞతో నాడించిన।
కాయము దో పాము తప్పా గారడిదా హరీ॥ ౨౩.

పూసలలో దారము వలె।
భూచక్రము బొమ్మలాటె పోలిక వలె నే।
గాసపడ సుఖము దుఃఖము।
జేసిన నీబొజ్జ కెంత సరివచ్చె హరీ॥ ౨౪.

ఈ దేహములో జీవుడు।
కాదనగా వొచ్చితాను కర్మములన్నిఙె।
యీ దెదనసెనా సాతో।
లేదా నది జేయు ఖర్మ లిఖిజూపు హరీ॥ ౨౫.

చెప్పను చూపను రానివి।
తప్పులు నే జేసినప్పుడు తరతరమున నీ।
వప్పాము యుంటివా లేవో।
యిప్పుడు నీ వెంచ నీకు చోద్యంబె హరీ॥ ౨౬.

నిజమైన మాయ జేసియు।
ప్రజ జేసిన పావములను బల్కించినయా।
మజ బెల్ప నాదువశమా।
ఘుజసత్వముగాదు నీకు చోద్యంబె హరీ॥ ౨౭.

నేబుట్టుబోటు నేనే।
కాబట్టియు జొచ్చి వెళ్ళక్రమమడిగితినో।
చేపట్టు బాపమెంచకు।
దాపురమా పూసగూర్చుదారంబా హరీ॥ ౨౮.

నాలో శతృత్వంబో।
భూతలమున రాక్షసుడనో పుట్టకమున్నే
మేతదిగివాచ్చినాడనో।
కౌతుకములు జపమునీకు గాబోలు హరీ॥ ౨౯.

పుట్టీపుట్టక నేర్చితో।
ఆ ట్ట్రీవల నేర్చితేమొ యిలజీవులతో।
కట్టిళ్ళజేసి నడుపను।
కట్టుకికొక కాసు నీకు గలదేమొ హరీ॥ ౩౦.

పుట్టిననాడే బలిక్కన।
కష్టములో జిక్క కావు కావు మటంచున్।
సొట్టలుయెంచను తుదనీ।
కట్టడియో గారవములా తనకాధు హరీ॥ ౩౧.

కామ క్రోధము లోభము।
పామరములుజుట్టినావు బలవంతముగా।
యేమరితె నీదుముక్తుల।
నామముతోదయ్య భక్తనాయక హరి॥ ౩౨.

అగణితములు నీచర్యలు।
భగములలో యుగములన్నిఫలమొందించే।
పగజూచి నిన్ను మరచితె।
పగవారా జన్మభూమి ఫలమయ్య హరి॥ ౩౩.

హరిపాదము లరిచేతులు।
హరినాలుకలోనుగూడి అవయాంగంబుల్।
నరవాహన మేర్పరచియు।
ఘోరమై విధనాడనీకు దురితంబె హరి॥ ౩౪.

మలమూత్ర మాంసరక్తము।
తులగాగే రోత కొంప తోలా తిత్తుల్లో।
పలుకేదబుట్టె నక్రుడ।
కులపావనుడెవడో తెలిసె గురుదేవను హరి॥ ౩౫.

యీలీలనాడి జీవుల।
కాలముదాటించు భక్తకల్ప ద్రుముణిక।
పోలించి మొదలువెతకితె।
కేళికె నీయందు బుట్టుకృత్యములు హరి॥ ౩౬.

పాగపెనగని బాలకునిగా॥
సొగసులు శృంగారములును చూపులా చూపై।
పొగనేర్చి యిపుడు వలదన।
దగునా బలవంతలింగధారణము హరీ॥ ౩౭.

భుక్తి ముక్తులు యిచ్చే।
శక్తియు నీయందు లేదా శాస్త్రములన్నీ।
యుక్తిన జెప్పిన చదువులా।
భక్తుల మ్రొక్కులును రాళ్ళపాలవును హరీ॥ ౩౮.

పాల్లో ముంచు నీదయ।
నీళ్ళల్లో ముంచు నేర్పు నేరము లెరుగగా।
కాలువలు దిద్దినట్టుగ।
నీళ్ళక్కడికేగినట్టు నీవెంట హరీ॥ ౩౯.

సుఖదుఃఖములకు నేనా।
వాగతో వాదించు కపటవాదివి నీవా।
వాగతెగని తులువ ధర్మము।
తగునా జీవస్వతంత్ర తనునీవె హరీ॥ ౪౦.

శరణన్నను కరుణించే।
ధొంపవే నీకెరుకలేని దొంగను కానే।
మరుగేలనయ్యా మనకును।
గురుడే యిద్దరికి సాక్షి గురుశయ్యా హరీ॥ ౪౧.

అనవచ్చునో అనరాదో।
తనువులో తనుదెల్పుగురుడు తానై యుండే।
అనవచ్చును వినవచ్చును।
కనవచ్చద్దముతో తన్నుగన్నట్టు హరీ॥ ౪౨.

కోతులకు యాటనేర్పిన।
జాతీయ్యములన్ని జూపుజగతికినరుడా।
నాతరిగ జీవకోట్లలో।
భూతలమేలేటి పరమపురుషుండ హరీ॥ ౪౩.

నాసామిని నూరంటిని।
యాసామికి నాకు యేమి యరమరలేదే।
వేసారి వెతలు జెందుచు।
భాషించిన పలుకునీదు భజనయ్యె హరీ ॥౪౪.

మూలముదెలిసిన యాత్మను।
శీలవ్రతమదియొ గురుని చింతన మదియే।
పాలింతువు తల్లివలెన్।
నేలింతువు పరమసుఖము నీయందు హరీ॥ ౪౫.

మెనుబదినాలుగు లక్షలు।
యనుమాత్రమె జీవకోట్లకన్నిటికొకడై।
పనువేరు పరిచి మాయతో।
కనుమూసియు గంతగట్టె క్రమమేమొ హరీ॥ ౪౬.

వడముడిచే బుట్టించియు।
నడుమశి నగుపగలు వగలు నానావిధమై।
కడతేరనియావు జీవుల।
సుడిగాలికి వాగుడు దిరుగుచోద్యంబు హరి॥ ౪౭.

నగవొచ్చు నీదుచర్యను।
తగులై రెండేసి లెక్క తప్పకనన్ని।
వొగవరలా రెంటుకత్తులు।
తగిలించిన నీదుమత్తు తలపేమొ హరి॥ ౪౮.

రాతిలా కప్పయహారం।
చేతమన నశిగా నీకదెన్నటి చుట్టం।
భూతలమున కీధర్మము।
నీతియు జూపించె కపటనేర్పరివి హరి॥ ౪౯.

చేకనుచు జేసినాదవు।
నీకే దయబుట్టితేర్చు నేరములన్ని।
యేకెంత పెద్దదయానను।
బాసకు సరియవునే నీదుభజనందు హరి॥ ౫౦.

యిలలోగానని వొస్తువు।
కలలోగానంగవచ్చు కడపటి యొవడో।
యిలయెల్ల మరచినప్పుడు।
వెలిలోపల జూచు రాజు విభుడెవడు హరి॥ ౫౧.

ఇట్టిట్టి వింతజూపియు।
పొట్టలు దినదినము యెంచ శుభమే నీకున్।
కట్టెలా ననలంబుండిన।
కట్టెయగునె ననలమునికి గారదము హరి। ౫౨.

ఇట్టివింతలు జూపి నన్నేమఱించ।
పట్టువిడిపించ నీకె యీపాతకంబు।
పొట్టబోయిన పనులన్ని చక్కఁజేయ।
పట్టుకొన్నయు దొరికె హరిపాదభజన॥ ౫౩.

నేననె రెండక్షరములు।
చేనికి గట్టైనయట్లు చెలియలికట్టై।
మానవుల కడ్డమైనది।
నేనుల నొకటడువనవల నెవఁడుండు హరి॥ ౫౪.

కాయా కొండపలి నీదే।
న్యాయంబన్యాయములును నిబిజోడుగ యా।
కాయమున పెనుగుచున్నవి।
యీఅర్థము తనుదీర్చు కృపజూడవే హరీ। ౫౫

మూలము దెలిసిన ప్రాజ్ఞ్యుల।
పాలించని వారివెంట బంటైతె మా।
మూలంబెఱుగని నీచుల।
పాలించేటి బిరుదు నీదేగాదే హరీ॥ ౫౬.

లంచంబిచ్చిన మోక్షము।
లంచంబేమియ్యకుంటె రక్షించవుగా।
యెంచగరానివి ఘటములు।
లంచంబేమిచ్చి మిమ్ముగాంచెద హరి॥ ౫౭.

బలి దానవుడుగు వేళను।
తలిదండ్రులు లేరు లక్ష్మి తానాకటుండెన్।
యిలనేర్పులన్ని నేనని।
పలికిన సామర్థ్య నీదుపాదములు హరి॥ ౫౮.

యాతనువు తనకు లేదట।
యాతనులో ఆటకాడు యితడో అతడో।
దాతలకు తానె కర్తట।
పాతకులెవరైరో జన్మఫలమెట్లు హరి॥ ౫౯.

మొదలొకటి లెక్కబెంచితె।
పదిపది కొకసున్న లెక్క పదివేలయ్యెన్।
మొదలొకటి సున్నజేసితె।
నిదిమొదలుగ భువనమెట్లు నిలిచుండు హరి॥ ౬౦.

ముంటిమొన యెవడుజేసెను।
చంటిలొ పాలెవడుబోసె సస్యాదులకున్।
యింటిపై వానమంటెలా।
వంటలు-చుద్రుచులు జూపుదాటెవడు హరి॥ ౬౧

రూపంబు లేనివాడవు।
రూపులు బహుయొంచరాని రూపులునీవై।
కాపురము జేసికపటు।
పాపంబనియెంచనేమొ ఫలమేమి హరీ॥ ౬౨.

అన్నీ నీయాటలెకా।
అన్నిటిలో కొన్నివావి యనియెడిదేమా।
వాన్నెలుగా జెప్పను యా।
పన్నిథ నీమరుగుజొస్తి ప్రాణేచ్ఛ హరీ॥ ౬౩.

క్షీరోదక న్యాయంబున।
వారై నీరైనవేళ నానేర్వదో।
కారణము దైవమాయను।
పేరవ్వరు జీవుడాడె పురమేది హరీ॥ ౬౪.

పట్టితి నీపాదంబిక।
పట్టిన పట్టిడుచుకంటె ప్రాణంబిడిచే।
గుట్టెల్ల ఘూంచిచూచితె।
పుట్టిల్లను బట్టబయలు పూర్ణుంద హరీ॥ ౬౫.

తనుపైతె ముట్టుబోకటు।
తనువనుకొని మునుగజేసి తమాతకాపరిచే।
తనువేమి కీడుజేశను।
గననీశుని గావబ్రహ్మత్యాగాబోలు హరీ॥ ౬౬.

వాక్కున హరియని పలుకను।
వాక్కుననే పలుకరాని వార్తలుపలుకుదు ।
వాక్కున పలికిన పలుకుల।
నేకము నీవేనటంచు నెరిగితిని హరి॥ ౧౭.

మూసిన ముత్యముపలెనే।
కేశము గనకుండ నీదుకృపచే నన్నున్ ।
వాసిగ పోషించిన దయ।
లేశము నామీద నీకు లేదయ్యె హరి। ౧౮.

నీకు దయబుట్టియున్నన్ ।
పోకిలె నీగంటురెంత సమసెనో నదిగా।
కేకోలది గాచుటెరుగను।
నీకడుపులానున్న మర్మమెవడెరుగు హరి॥ ౧౯.

సిగ్గలకే రాలేవో।
దాగ్గులు జేసితివో నిన్నెరుగక నేనా।
తగ్గులుగా బలికితినో।
ప్రజ్ఞలు యాలయ్యె నాతో పలుమారు హరి॥ ౨౦.

నీచాత్ముడనని చూడకు।
మోచక్రధరాయటంచు మ్రొక్కితినీకున్ ।
యాచకుడ దాసుసేయని।
వాచకుడని చూడవలదు వసుధీశ హరి॥ ౨౧.

తల్లియు దండ్రివి నీవని।
యుల్లములో సంతసించి యుప్పొంగుచునే॥
కల్లలు సుల్లలు బలుకను।
చల్లార్పగదయ్య నాదు సంశయము హరీ॥ ౨౨.

పాలాయ నాల్గువిధముల।
నాలోనే వెన్న పెరుగు నడిచల్లాయెన్।
నీలీల వేరుకాయక।
పాలల్లో నీరువేరు పడకుండ హరీ॥ ౨౩.

పాపమునే సంసారము।
నీవనుపున గలిగెగాని నేబ్రాప్తునునీ।
పాపంబు గూలిపోనే।
పాపముగా ముచ్చుపలుకు బంగారు హరీ॥ ౨౪.

అక్కరగలిగిన ధీరవని।
మ్రొక్కితి నోటంటియెంచి మురిసితి లేదా।
యెక్కువలు చాతగాదిక।
మ్రొక్కితె దయలేనిరాజు రాజవునె హరీ॥ ౨౫.

గోరంత పరిశవేదియు।
తేరంతయు యినుము సోకి తెగిబంగారా।
నారీతి నజామీళుడు।
కోరియు మీరాజ్యమలె గోవింద హరీ॥ ౨౬.

తెల్లటివన్నియు పాలని।
యుల్లములో నమ్మియున్న దడియెరుగవె నీ।
వాళ్ళెరుగని శివమున్నదె।
పిల్లను మరచేటితల్లి పృధివేది హరి॥ ౨౨.

కడతేర్చు దీనరక్షక।
ఒడియుంచేలయ్య నీకు బిడ్డనుగానా।
పడమడిచే కడతేర్చిన।
జడుడని నవ్వెదరు భక్తజనులెల్ల హరి॥ ౨౩.

యీతనువుతోను శిరసా।
పాదములకు శరణటంటిపనిలేదని నా।
మీదనడిమూడడుగులు।
పాదత్రయమూలమునకు బలిసాక్షి హరి॥ ౨౪.

గరదాటనిస్తె కొడుకునే।
శరతను నొకబాసజేసి చెల్లించుకొ నీ।
శిరసందు పూలుబెట్టియు।
కరములు ముకుళింత్తు బాసగాజేయు హరి॥ ౩౦.

నాస్వామివి నీవే సని।
బాసకు లోనై తినీకు బుట్టకయుంటె।
దాసుల మాటలు విననని।
శేషునిపై మెట్టునీకు సేవకుడ హరి॥ ౩౧॥

దరిజేర్పను శిరులివ్వను।
ధారజేయను కర్తవయ్య దోషంబనుచున్ ।
హరికథలు విననిఘంటా।
శరునకు మోక్షంబొసంగు గారడివి హరీ॥ ౨౨॥

బాల్లిగడ్డంత ముద్దో।
చెల్లని విషపురుగు శయ్యచల్లదనంబా।
గొల్లలయిండ్లను దొంగై।
యుల్లాసం బాత్మ మగడవయ్యేది హరీ। ౨౩.

భక్తులకు ప్రాణరక్షక।
భక్తిలో నీ కొలువుకొలిచి పలికిన పలుకా।
సక్తినిను జెందజీవన్ ।
ముక్తుల జేయుదువు భక్తి మూలమున హరీ॥ ౨౪.

యీదేహమెత్తె నీదయ।
నీదేహము దప్పినిన్ను యెఱుకుటలేదే।
మీదందు రొక్కకాసును।
కాదందురె సామి కాసు కానుకయు హరీ॥ ౨౫.

ఆయువు కొంచంబాయను।
కాయములో జీవుడేపకాయకు సరియై।
పాయకను మధురమానట।
కాయములో నిన్నునేను గన్నపుడె హరీ॥ ౨౬.

నీకే దయ రాకుంటే।
ఆకే ఆహ్లాదదండ్ర అదినీదయతో।
మూకెంత యెండియున్నను।
నీకరుణతో నిగురుబుట్టు నిజముగను హరీ॥ ౨౭॥

నీమాయ గెలుప జాలక।
కామాంధుండాయ శంభుగౌరీపతియై।
నీమాయ గెల్వ నేననె।
పామరమే వొట్టిపశువు భారంబె హరీ॥ ౨౮॥

పట్టుపట తొసగి పీటయు।
బట్టుక దిరిగేటి దారి పట్టున నన్నున్।
పుట్టించిన నేరముకై।
పట్టిన పట్టిడువ రాజపౌరుషమె హరీ॥ ౨౯.

అనవలశి నన్ని అంటిని।
విన లేకనుయుంటె ద్రుష్టమిటువలెనేమో।
ననుమాన మేలయింకను।
ధనహీనుని రాజధాని వినడేమొ హరీ॥ ౩౦.

విదురనకు మోక్షమిచ్చిన।
మధురాపుర మవుడుకట్టి మరియిచ్చెనొకా।
పదినైదు కలశివొచ్చెను।
యిదిచెప్పను చూపరానివింతయ్యె హరీ॥ ౩౧.

శ్రీరామా యనిఆత్మలా।
పారాయణ జేసినట్టి భక్తులవశుడా।
కారుణ్యముచే పార్థకు।
నీరూపునుజూపి ధన్యు జేసితివి హరి॥ క౨.

ఒకసతిచే పండ్లుతింటివి।
ఒకసతిచే బలుసుగూర నొక్కనిఅటుకుల్।
నొకశూద్రునింట గుడిచియు।
యికలంచం బిచ్చువారికిగలవె హరి॥ క౩.

శ్రీరామ రామ యానిసను।
కారాకులు దుల్లనట్లు కర్మముడుల్లున్।
యీరీతి శాస్త్రముండగ।
మారాకులు పూర్వకర్మ మననేల హరి॥ క౪.

పలుగాకి కావుకావన।
బలుఘుల్లనె నీదుకడుపు సత్యంబునకే।
ఫలమిచ్చి తప్పులెన్నక।
కలడే నీవంటిరాజు కలగన్న హరి॥ క౫.

అంటే కోపంబా దశ।
కంఠుని తమ్ముడును నీకు దయగలచుట్టం।
బంటుతడా సుగ్రీవుడు।
తంటలకా నేను దలచె తలపెల్ల హరి॥ క౬.

యేటికి నాతో వాదము।
నోటికి చేతికిని యెగ్గులుండుగా జగముల్।
పాటించి మనుప యేలిన।
కోటితో నేనొకడ నీకు కొదువేల హరీ॥ ౯౭.

ఉడుతను మోక్షంబిచ్చిన।
నడుగులు మడుగులును బరిచి హరిగోవిందా।
కడతేర్చుమనుచు బలికెనా।
పుడమిలో నీవార్తలెల్ల బూతయ్యె హరీ॥ ౯౮.

శిరమొంచి మ్రొక్కి వేడితి।
హరిగోవిందా యటంటి హరిహరియని నే।
పరిపరివిధముల బిలిచితె।
కరినేలిన నాటి కరుణ రాదేల హరీ॥ ౯౯.

శిరమొంచి చేతులెత్తితి।
హా౨ శివయనలేదు చెవుటి హాళ్యంబైతే।
శరణార్తి కేదితపో।
దరిజేరేదెట్లు రామదాసులకు హరీ॥ ౧౦౦.

పలికించిరయ్య గురువులు।
పలికితి ధర్మార్థశాస్త్ర మర్మములన్నీ।
పలికించువాడు హరియని।
పలికిన నాతప్పులన్ని క్షమియించు హరీ॥ ౧౦౧.

మంగళము లోకగురునకు।
మంగళమిళయనునకు మహాసీయమ్మనకున్।
మంగళ మాత్మేశునకును।
మంగళమిల పోలుకంటిసోమునకున్॥ ౧౦౨.

అలనాడర్జునునకు।
యిలనీ తనువునను సకలరూపులునీవై।
స్థలమేరుపడక జూపిన।
నెలవెక్కడ మాన్యమాయ యిలలేవు హరీ॥

శ్రీహరిభక్త సంవాదము మొదటిభాగము సంపూర్ణము.

శ్రీ హరిభక్త సంవాద శతకము

-రెండవ భాగము-

శ్రీ సద్గురు వేనమః॥

శ్రీ శారదాంబా యనమః॥

శ్రీ గణాధిపత యేనమః॥

శ్రీమదఖండిత లక్ష్మీ।
రాముడు రాజాధిరాజ రాజేశ్వరుడా।
భీమపరాక్రమ జయశ్రీ।
రామా నీబంటుపింటు రక్షింపు హరీ॥ ౧.

మ్రొక్కితి శ్రీమద్గురునకు।
దక్కితి నీవాడనంటి దయయుంచియునా।
కొక్కటిజెప్పితి వలనా।
టక్కర మరువకుమటంటి తెరగొప్ప హరీ॥ ౨.

ఇది రామ నామమంత్రము।
మదిలోపల తానెపలికె మర్మము తెలిసెన్।
కుదిరింది లేని దెరుగను।
కొదువలు నాకేల నిజముగోరితిని హరీ॥ 3.

దండము శ్రీసద్గురునకు।
దండము భవహరుడనీకు దాసుడనైతిక।
గొండెములు బలుకనీయక।
యుండుము శ్రీసింగదాస హృదయమున హరి॥ ౪.

మొక్కల బోరలకు మనసా।
కుమ్మరి ప్పురుగుండినట్లు కురువై మనగా।
యిమ్మై నిను గాపాడును।
నమ్మిన నీలోన జీవనాయకుడ హరి॥ ౫.

గురువాక్యయుక్తి జెప్పిన।
సరుడా గురిదెలిసి నాత్మనమ్మినయపుడే।
హరియుందును తనలోపల।
చెరుకున రసమున్నయట్లు సిద్ధముగ హరి॥ ౬.

పుద్దులతో బ్రొద్దుబుచ్చక।
బుద్ధిలో నిన్నెతుకునట్టి బోధములకునీ।
వొద్దనె యుంచుము నిజమై।
పెద్దల ఉపదేశమంద్రు పిన్నలకు హరి॥ ౭.

హరిభక్తులు హరభక్తులు।
శరణులు శాక్తేయపరులు సర్వమతంబుల్।
సరిగా మెచ్చెదుచూచునా।
గురుపుత్రులకిదియె మంచిగుణమయ్యాహరి॥ ౮.

ఉత్తమ జన్మంబనుచును।
తొత్తుల నడుమవళ్ళనడచ దొరవున మాతుం।
కత్తెంత। మంచిదయినను।
తుత్తుమురుగ నరుకకున్న తుదిదాగున హరి। ౯.

మచ్ఛంబై జలధిలోజొర।
మెచ్చియు నీకేమి భాగ్యమిచ్చిరి సురలున్।
తుచ్ఛముగాదది భువనము।
రక్షించే కొరకు మచ్ఛరాజైన హరి॥ ౧౦.

క్షీరాబ్ధి దరుచునప్పుడు।
ఘోరంబై విషముబుట్టి కుధరముగ్రుంకన్।
కారుణ్యరసము దప్పక।
మేరువ పైకెత్తె కూర్మరాజైన హరి॥ ౧౧

ఆదముగ నాత్మమెచ్చగ।
పందివి గమ్మనిరి యెవరు సద్గులకొరకై।
ముందుగ సృష్టియు నడిపే।
టందుకు హిరణ్యాక్షు జంపకిటివైన హరి॥ ౧౨.

నరసింహాకృతి జూపిన।
ధరణియు గడగడనువణికె తారలుమల్లెన్।
హిరణ్యకశ్యపు జంపిన।
నిరతము ప్రహల్లాదుడాయె నీదాసు హరి॥ ౧౩.

వామనరూపము దాల్చియు।
నేమముతో బలినికట్టి నీకెంతదయో।
సీమంత పాదములకును।
శ్రీమత్సామ్రాజ్యమిచ్చి శిరిబాండె హరీ॥ ౧౪.

భార్గవరాముడు నీవై।
స్వర్గమునకు రాజతలలు సోపానంబుల్।
నిగ్రహముతోను గట్టిన।
మార్గము నాతరమె తెలియ మదినెంచ హరీ॥ ౧౫.

జననీజనకుల మాటకు।
ననుజుండును నీవు సీత నడవులకేగి।
మునులకు మోక్షమునిస్తివి।
దనుజల శిక్షించు రామధరణేశ హరీ॥ ౧౬.

బల రామ కృష్ణమూర్తుల।
పలుకులె వేదాంతసూత్ర భావములవెశా।
ఇలలో గుయవాక్యంబులు।
ఫలియించెనవారికిహము పరముందె హరీ॥ ౧౭.

యేమనక నూరకుండిన।
పామరులకు బౌద్ధరూపస్వామివవలెనే।
పామరుడున్నాడందురు।
నీమహతత్వంబు దెలిసె దెన్నటికో హరీ॥ ౧౮.

బంగారు తేజినెక్కియు।
శృంగారము కలికి రాజ కుఱుదవై నీ।
చంగటి నిలిచిన కుఱుల।
తుంగలాగల్పితివి భక్త ధూర్తులను హరీ॥ ౧౯.

రామానుజ నీపానువు।
పామే నినుదెలియలేక ఫణములువంచెన్।
నీమాయ నీకే దెలియును।
నాకుహదేవునకు దెలియ నన్నియును హరీ॥ ౨౦.

ఎంతదయ గలుగుధారవో।
కౌంతేయుల ద్రౌపదియును కాపాడిదయన్।
సంతతము భక్తులిండ్లను।
సంతతమూడేటి సర్వసముదయ్య హరీ॥ ౨౧.

యెడతెగని సంపదలుబహు।
కడలేని పదార్థకోటి కొల్లైయున్నన్।
చెడకుండ నిల్వదొక్కటి।
చెడనిపదార్థంబునీదు సేవయ్య హరీ॥ ౨౨.

నీదయచేతను వింటెని।
నాదము గోవిందయనుచు నాలోపలికెన్।
పాదుకొనివింటె చదు।
వేదములో సారమెల్ల వినబడెను హరీ॥ ౨౩.

ముక్కు తుదనిక్కి చూచితె।
చక్కగ ముఖమందు బొట్టు సరిగా నీవే।
చుక్కలలో చంద్రునివలె।
అక్కడ నీవెంకిచూస్తి నఖిలమును హరీ॥ ౨౪.

కన్నులలో చిన్నపాపై।
మిన్నులలోయున్నతములన్ని మెరయుచు తనలో।
కన్నులు మూసిన తెరచిన।
యున్నది యున్నట్టుగానవచ్చేది హరీ॥ ౨౫.

గుణమింత లేక యూరకె।
కనరానిది కానవచ్చె కంటినియంటే।
విన వేడుకమాటలతో।
కనబడునా గురుడు తనకుగాకున్న హరీ॥ ౨౬.

తల్లియు దండ్రియు గురువులు।
కొల్లలుగా నీదుపూజ కొడిదలియకనే।
యల్లాచదువులు చదివితె।
యిల్లలికితె పండుగౌన యిలమెప్పు హరీ॥ ౨౭.

నాదంబు నీకువాకపై।
మేదినినున్నావు సకలమూర్తులు నీవై।
శోధించి వేరుపరిచే।
సాధన నాకేలభక్తసంజీవ హరీ॥ ౨౮.

నీముద్దుగోరి భామలు।
శ్రీముఖములు వ్రాసి రాయంచిలుకను బంపే।
రాముల గుంపులలోపల।
రాముడవై యేలినట్లు రావయ్య హరీ॥ ౨౯

తానుగ గుంపుల లోపల।
గానక మోహమున గోపకన్యలు విడవక।
నానందభాష్పధారల।
నానుచు నిను నాత్మదెలిసి నారయ్య హరీ॥ ౩౦.

సతి తప్పులెన్ని జేసిన।
రతివేళను సమ్మతింతు రాపతి దయతో।
గతినీవనె రతిగోరిన।
పతిమాధులకిచ్చినావు నఖిలంబు హరీ॥ ౩౧.

మెచ్చులకు దాసిననసే।
మచ్చరములు తప్పులెంచి మననియకుండా।
హెచ్చించి నాకుగట్టితె।
రచ్చకు దీసెదను నిన్ను రాకున్న హరీ॥ ౩౨.

మతిగలిగినప్పుడే మిము।
బతిమాలిడినాటకొరకు పాయరదనక।
సుతులెన్ని తప్పుజేసిన।
సతిదయ తలిదండ్రు లెంచరవిరొల్ల హరీ॥ ౩౩.

మలభక్షణ జేయుపశువుకు।
ఫలమొకటియు దానబుట్టుపాలకునెయ్యక్
కులమెంచ రచ్యుతమందురు।
కులమూ నిన్నాత్మనిల్పుకున్నదియో హరి॥ 3౪.

కోరిన కోరికలియ్యవు।
పారిన పాపంబు బోదు బలవంతముతో।
కోరితిని యెండమావుల।
పారిన నీళ్లనుచు నాశబడినట్టు హరి॥ 3౫.

యెందాక యెదురుచూచితి।
సందడిబడి నన్నుమరచి సాకేతాధం।
బిందాశ బ్రోచివిదురుని।
విందులకును బోతివేమొ యిలలేవు హరి॥ 3౬.

అబ్బబ్బ నిన్నుగోరితె।
దబ్బరలో భక్తులకును నతిసులభుడవై।
గొబ్బున నేనుగపిలిచిన।
దొబ్బక పరువారువెఱ్ఱి ధోరవయ్య హరి॥ 3౭

ఆపదలు జెందనియ్యకు।
కాపాడుము కన్నతండ్రి ఘట్టిగయిప్పుడున్।
నాపాపమెంచి చూచితె।
నేపాశము విత్తు విషమునీచుంద హరి॥ 3౮

పలికబిరుదులు గట్టితె।
నేలుము నావంటికష్ట హీనులనేలక।
నేలనిది బట్టిపేలిక।
మేలానే బిరుదునీకు మెచ్చానే హరీ॥ ౩౯.

శబరెంగిలి పండులదిను।
నపకీర్తియు నపుడులేదా నంతకు నాతో।
నపకీర్తి యేమివాచ్చెను।
యిదిచెప్పను చూడగాని వింతయ్యె హరీ॥ ౪౦.

అంతకు మునుపే దాసుల।
పంతము చెల్లించు మనుచు బిరుదెవడిచ్చెన్।
పంతము నాతోజాయకు।
బంతిలా వలపతుమమృతపానంబె హరీ॥ ౪౧.

యీరీతిన రక్షించే।
భారకుడని నిన్నుదూర బలికినపలుకుల్।
నేరంబులెంచకోమటి।
జేరంబా కొన్నభిక్షపెట్టేది హరీ॥ ౪౨.

ఒకయుగము బాలవ్రైతివి।
వొకయుగమున జారచోర వార్ధికమువా।
వొకయుగము కలవాలేవా।
యికనడిగిన మందుకైన యిలలేవు హరీ॥ ౪౩.

బండల వానయు గురిసిన।
కొండయు కొనగోటనెత్తి గోరక్షకుడా।
చండి యుప్రేడేల మరచితె।
పండితునకు చెండిమతము ఫలమే హొ హరి॥ ౪౪.

పసులన్ని వేరువేరై।
ఘనముగ జేసేటిపాలు ఘట్టిగ నొక్కటై।
తనుచూపులెన్ని అయినను।
యున్నదును లేకున్న చూపు లెన్నడెవ్య హరీ॥ ౪౫.

అబ్బబ్బ నీదుచింతన।
[illegible]బ్బనయుక్తై।
నిబ్బరము [illegible] లకు।
కొబ్బరిలో నీరు యిముడుకున్నట్లు హరీ॥ ౪౬.

తపములకు కొంత నేమము।
నపరాధము లేశమైన నదిసంకయమా।
యుపమొకటి దానిగలిగే।
జపమే నీమంత్రసిద్ధి జలజాక్ష హరీ॥ ౪౭.

అన్నన్న యెంత బిలిసిన।
కన్నులతో దయ్య నన్ను గంటివా లేదో।
మిన్నంత నేను గాకిన।
కున్నంబత నడిగినట్లు బోర్క్యంబు హరీ॥ ౪౮.

ధరపెద్దలరక్షించే।
శరణాగత బిరుదుగట్టి చెల్లించుకో యీ।
యరవుంచ కోరివిడుతవా।
శిరసును లేనట్టిబొమ్మ శివముభును హరి॥ ౪౯.

కాయము విడిచేటప్పుడు।
భావిలో బడునట్లు కంప బడు కాకివలెణ।
వాయువులు నాడకుండిన।
చాయకు దిక్కెవ్వరపుడు భరియించ హరి॥ ౫౦.

పుట్టించి పాలియజేయను।
గట్టిగ రక్షించుభారకర్తవు నీవై।
పొట్టనెడి గుట్టుజేసిన।
కట్టడికే మనుజసేవ కారణము హరి॥ ౫౧.

అక్కరకు నూరుఅడిగితే।
యెక్కువలేమయిన యిచ్చి వెధ బెందితివా।
అక్కరకు రానిద్రవ్యము।
యెక్కువలుంటేమి లేకయుంటేమి హరి॥ ౫౨.

ఆశించువారి కియ్యకు।
భూషించేవారికిచ్చే పుణ్యంబేమో।
కోసలకు మోక్షమిచ్చిన।
వాశికి ముక్కిబోదు వైకుంఠ హరి॥ ౫౩.

జగమంత నిన్ను మెచ్చిరి।
వాగధీశుని నన్ను మెచ్చ వలెనంటేమీ।
నగణితములు నిన్నడుగను।
తగుమాత్రమె కోర్కెదీర్చ దరియింప హరీ॥ ౧౪.

నేనడిగినంత యిస్తే।
నేనుగనపై నొక్క భేరి వేసిపరాకా।
మానుగ చాటించెద ధర।
మానవకోట్లకును చందమాయయ్య హరీ॥ ౧౫.

కరి మకరిచేత జిక్కిన।
వరుసనె సంసారమందు వర్తించుచు యే।
దరిదాపులేక జిక్కిన।
దరిజిక్క భవత్కటాక్ష తలపందు హరీ॥ ౧౬.

మోసంబే నీబిరుదుకు।
నాశమునేవడైన నడిగ దదిలేకుంటే।
యాశించికొ నగవలెనో।
వేషములో గట్టిబిరుదు యేలయ్యా హరీ॥ ౧౭.

సరి నీకు భాగ్యవతిసీ।
సుతుడే నిర్మాణభువనసుందరుడైతే।
కొతుకేలనయ్యా మనుమని।
కతి భాగ్యంబిచ్చి వాద్దనాడించు హరీ॥ ౧౮.

సామతులు యెన్ని జెప్పిన।
నీమనసే రాళయుంటె నిజమేమియు లే।
వేమాత్రము పాలులేకను।
గోమూత్రం బెంతయుంటె గుణమేమి హరి॥ ౫౯.

చుట్టు చెలులుండగానిను
కట్టిగ నాకభామనడిగె కయ్యాలమునీ।
గుట్టేమి దెలియ లేకను।
యేటికి యిల్లిల్లుదిరిగె దేటికిని హరి॥ ౬౦.

ఒకపూలదండ వేసిన।
మగువను వక్రములుదీర్చి మన్మథకేళిగా।
తగజూడ్ప ముద్దులయ్యెను।
తగుగా రాజేంద్రభోగతల్పంబు హరి॥

తా మునిగినదే గంగటు।
తామే వలసినది రంభధరలో నిజమే।
నీమనసొచ్చిన చోటులు।
దోమను ధారజేయభక్తు ధుర్యుడవు హరి॥ ౬౨.

ప్రజమెచ్చ బల్కులాడక।
వజదాగిన పిట్టవలెను వాదించక నే।
నిజమనుచు నిన్నుగొలిచిన।
భజనయు వైకొనని రాజు రాజ్ఞానే హరి॥ ౬౩.

తగనూరు పింశివంటలు।
వగలో జేయించి నూర్వ్రతశీలంబుల్।
వగదెగని దేహకష్టము।
వగదెగు నీయంచు యెరుకయున్నపుడు హరీ॥ ౬౪.

అప్పయ్య దొరికె నేటికి।
గొప్పైతినటంచు వొట్టిగోవిందలతో।
చప్పళ్ళ గొట్టి మొక్కితె।
యొప్పితివా నన్ను మరచియున్నావా హరీ॥ ౬౫.

ఘట్టెం డాముదమున బడ।
గట్టిగ వంటేటి యంతగానక నేనుఁ।
యుట్టిపడి నడిగిదూరితి।
యెట్టిదో నీమనసు పదిలమువడెరుగు హరీ॥ ౬౬.

నాకృత్యములఁ జెప్పితె।
నీకుఁ దయాబుట్టు కొదువలేటికి నాకుఁ।
ప్రాకృతము లెంచి చూడను।
నాకేటిభయంబు భక్తనాయక సద హరీ॥ ౬౭.

చెప్పిన బాయను పాపము।
చెప్పితి నీపాదములకు శరణని మనసా।
కప్పవలె గంతులేయక।
తప్పను సుఖదుఃఖములకు తనువయ్యా హరీ॥ ౬౮

అమ్మమ్మ నీదుభాగ్యము।
ముమ్మూలగన్నట్టి తల్లి మూలాంత్యయము నీ।
మాహాత్మ్యయున్నది యమ్మటు।
రమ్మనక రాతిగుండె దానియదు మారి॥

కొండంత రాజవపుదురా।
దండము చెయ్యరి మ్రొక్కి బాలుడనుటు।
చండాలనైన గాతురా।
దండము నేనంటె చెండ్లతలాపాయ మారి॥ ౨౦.

వ్యర్థముగాదీ పల్కులు।
సర్థము ప్రాణంబు నీది తన్నదితప్పు।
ప్రత్యేకము గా చెందురు।
సత్యాత్మాకముతక్కయుంత చాతుర్య మారి॥ ౨౧.

క్షేత్రంబెరిగియు విత్తును।
పాత్రము గుర్తెరిగి దానములివ్వు లుమా।
వార్త జగమంత యెరుగునె।
పాత్రులనో తెలియక నన్నపాత్ర మారి॥ ౨౨.

ఈతనువు నీపదార్థము।
యీతనువున నీవుయుక్తి మది నిల్పుటే।
యీదేవుడాడి పోయెను।
నీయత్నము లేరచిక్కు ధర్మ్యము మారి॥ ౨౩

తనకొడుకు బ్రహ్మదేవుని।
తనయులు యీజీవకోట్ల తగనిర్మించే।
తనపేరు తాలయొమాదటు।
తనతనయుల తాముడించె ధర్మంబె హరి॥ ౨౪.

మనసా కోర్కెలు గోరకె।
ననుమానంబేలయింక నన్నిటికతడే।
పనులన్ని వొప్పగించుము।
వెనువెంటనె దిరుగునిన్ను వేచురక హరి॥ ౨౫.

యెప్పటికీ దయబుట్టునో।
నప్పటికే అయమెన్న అయితే భయమూ।
ఉప్పెంత పాతగిలిన।
చప్పనగా బోదు వొట్టిసంశయము హరి॥ ౨౬.

పప్పులుబెట్టియు పోరును।
నప్పటికి నామ్రనిప్పనట్లు నతిబాలుగా।
దప్పాయని శరణంటిని।
తప్పేనాకన్న పెద్దతనమేల హరి॥ ౨౭.

అశోకబావనయ్యయు।
గోవిలా బంధాము బట్టి వెన్నటుకలె నే।
నాపించి దోసిలొగ్గిన।
కోపించేవేబిరుదు మాలకొట్టెకదా హరి॥ ౨౮.

నీవాక్యవనములు జేసియు।
నీవిచ్చిందనుభవించ నీదాసనైనా।
నీవుబిలువవాలక్ష్యడు।
నేనిదుగో నీసామ్ముకదకు నిమశ్చేర్చు హరీ॥ ౭౯.

కర్పూర దుర్గిసాకిన।
నేర్పాటును లేనియట్లు దూరుకేనీనై।
పర్వాలు కుఖుడువిడిచిన।
నేర్పున విడిపించు తనువు నీయందు హరీ॥ ౮౦.

యెరుగని బాలులు బల్కిన।
మురియుచు తలిదండ్రి ప్రేమ హృదయంబునసే।
పలుపోక బారుకరుణులు।
తెలుగ వుండెమి నిన్నెరిగుండె హరీ॥ ౮౧.

తప్పాలు పాప్పాలు నన్నియు।
జెప్పితి శరణంటి దేహచింతలు మరిపీ।
తర్పించి శరణుబొందిన।
తప్పులు నీబంటు బంధుతలుగందు హరీ॥ ౮౨.

దోషములు శతసహస్రము।
జేసియు నీదురుగుకొచ్చి శరణన్నపుడే।
దాసరి తప్పాకదండము।
పినవులకల ధారలుగని మెచ్చుదు హరీ॥ ౮౩

అటుమీదట నీదయ యిక।
కుటిలాత్ముడ క్రూరకర్ముడనుచు దయలే
కుటుమాయ లింద్రజాలము।
యెటువలె రక్షించగలవొ నీవెప్పు హరి॥ ౯౪.

భేరి మృదంగ ధ్వనులతో।
ప్రేరులు దీపోత్సవములు దినదినమును ని।
న్నారాధించిన పుణ్యులు।
వారే మానవులు వంశవర్ధనులు హరి॥ ౯౫.

రుగువను వర్షము కురిసిన।
దిగువను వాగైనయట్లు తిరుమలకురుణా।
నగుపడెడి విశ్వమెల్లను।
భగవంతుడు గాగదోచు భక్తులకు హరి। ౯౬.

మంగళము హరికి బాడిన।
నంగనలతో తానువొచ్చి నాత్మలకెల్లన్।
కొంగు పసిండిగ వరములు।
శృంగారము శోభనముల నొసగు హరి॥ ౯౭

హరిభజన సేయువారికి।
వరపుత్రులు పౌత్రవృద్ధి వాహనములతో।
దుర్భిక్షములు పొందనియట్లుగ।
సిరులతో రక్షించు లక్ష్మిపతిశ్రీ హరి॥ ౯౮

ఓరిమిలో జేయుధర్మము।
పారము సద్గతికి [illegible]।
కోరినఫలమిచ్చును యీ।
కోరిక తదతేరమార్గ [illegible]॥ ౧౯

పాలించె ధారయు లేకను।
కాలము కర్మంబు దేశ [illegible]।
వేలన్ని చెట్లు మొలచిన।
పాల [illegible] చింత తనకు [illegible]॥ ౨౦

తరుతరుదధి ఘృతమునకై।
తరుతరు నేయుమున [illegible]।
తరుతరు బ్రతుకుటకోరకును।
తరు [illegible] తత్వజ్ఞులంత [illegible]॥ ౨౧

జ్ఞానులు తరుతరు రంగణి।
జ్ఞానో కాదన్న [illegible] లేక।
జ్ఞానికి తరువగ వళము।
మానికి [illegible] త్రిభువనములు [illegible]॥ ౨౨

తరచిన క్షీరాంబుధిలో।
నైరావతమాదిగాను [illegible]।
తరువగ పెద్దలు తములో।
[illegible] తంగ [illegible]॥

తరుతరు నవరత్నములును।
తరుతరు వేదాంతసూత్ర తత్త్వసారాధిగా।
తరించిన పెద్దలు వ్రతు।
తరుతరు రంగయ్యభుక్తి శ్రావణకీర్తన హరి॥ ౯౪.

తరుతరు రంగపిపాదలా।
హరికర్పితమైన గొల్లలమ్మిన తల్లి।
ధరజీవు లభ్యతముదియని।
గురుమంత్రము చెప్పిన శిష్య గోష్యంబు హరి॥ ౯౫.

తరుతరు రంగనికేవము।
నరుడుగ హరిదాసుడయ్యె హనుమంతునకు।
గురుతుగ నిచ్చినదదిగో।
నిరతము సేవించుకొనుమనోహరా హరి॥ ౯౬.

హరిదాసుల సేవించే।
గురుమంత్రం బిట్టిదనుచు గురిపార్థముతో।
తరముగ రంగని కొలచిన।
తరుణులగు మనసార్చి గానాలు హరి॥ ౯౭.

హరిరంగము రెప్పాటుకు।
పరమానందుల శరణాగతంబిడుచు।
గౌరవాలిన ప్రభుకైంది।
చారుతర వెన్నెట్టి ఇంటి ప్రకాశము హరి॥ ౯౮.

బంగారుపూల దుప్పటి।
రంగైన రవల్ కిరీట రత్నభూషలతోడ।
శృంగారము మీర దేవరువను।
రంగడే దైవంబు భక్తరక్షకుడు హరి॥ ౯౯,

హరి భజన సేయ నేరను।
హరియే గురురామయ్య సాక్షాత్కారరూపి।
హరిపలికినంత పలికిన।
ధరలో కవిగాయకబృందము హరి॥ ౧౦౦,

కొండంత మ్రొక్కు మ్రొక్కితి।
దండము రఘురామచంద్ర దండము కృష్ణా।
దండము వేదోద్ధారక।
దండము కోదండదీక్ష గురుసదను హరి॥ ౧౦౧,

శ్రీరఘు రంగని గొలిచిన।
నరులకు నానందభోగ మవనియందే।
విరులిచ్చును యెల్లప్పుడు।
శరణమ్మన దాసజనుల సంరక్షకుడు హరి॥ ౧౦౨,

శ్రీ. శ్రీ. శ్రీ. శుభం.

ముంగ్గిట మెల్లక్వదు శ్రీ।
శంగరదాసుండు పలుకు శిరశిచ్ఛృత్తై।
శృఙ్గారంబుగ వోల్ పరి।
రంగుగపోల్ కంటివాస రాజీవ హరీ॥ కం 3.

శ్రీహరిభక్తసంవాద శతకం రెండో
భాగము సంపూర్ణము.

Printed by S. V. Raghaviah,
Chendramowleswara press, Kurnool.

శ్రీహరిభక్తసంవాదశతకము

SL NO 483

13444